

కరీంనగర్ జిల్లాకు చెందిన చిన్నారులు కాటిపల్లి శ్వాస, సృష్టిసాయి

పోలీస్ అధికారి నుంచి
కాపాడండి

- మా అమ్మానాన్నల్ని దౌర్జన్యంగా జైలుకు పంపిండు
- కరీంనగర్ కలెక్టర్‌కు ఇద్దరు చిన్నారుల గోడు

కరీంనగర్ కలెక్టరేట్, మార్చి 24 : 'మా నానమ్మ కష్టార్జితంతో ఆరు గుంటల భూమి కొనుగోలు చేసింది. దానిని ఓ పోలీసు అధికారి దౌర్జన్యంగా ఆక్రమించి, నిర్మాణాలు చేపడుతున్నాడు. దీనిని అడ్డుకోబోతే మా అమ్మానాన్నలపై కేసులు పెట్టి, జైలుకు పంపాడు' అంటూ కరీంనగర్ జిల్లా జమ్మికుంటకు చెందిన చిన్నారులు కాటిపల్లి శ్వాస, సృష్టిసాయి కలెక్టర్ పమేలా సత్పతికి తమ గోడు వెళ్లబోసుకున్నారు. సోమవారం కలెక్టరేట్‌లో జరిగిన ప్రజావాణిలో ఆ చిన్నారులు కలెక్టర్‌కు అర్జీ పెట్టుకున్నారు. 'చట్ట ప్రకారం అన్ని డాక్యుమెంట్లు ఉన్నా అధికార బలంతో మా పేద కుటుంబంపై పోలీసులతో అక్రమ కేసులు బనాయిస్తున్నాడు. రెవెన్యూ, పోలీస్ అధికారులు కుమ్మక్కై మా భూమిని ఆక్రమిస్తున్నారు. క్షేత్రస్థాయిలో పరిశీలించి, మాకు న్యాయం చేయాలి. దాడులకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలి.' అంటూ దీనంగా వేడుకున్నారు.

సిరిసిల్ల ప్రజా వైద్యుడు
ఇకలేరు

- అనారోగ్యంతో అనిల్‌కుమార్ మృతి
- కేటీఆర్ సంతాపం

రాజన్న సిరిసిల్ల, మార్చి 24 (నమ స్తే తెలంగాణ): రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రజా వైద్యుడు సందుగ అనిల్ కుమార్ (64) అనారోగ్యంతో సోమవారం మృతి చెందారు. సిరిసిల్లలో అనిల్‌కుమార్ ప్రజా వైద్యశాల పేరుతో దవాఖాన ఏర్పాటు చేశారు. తన వైద్య సేవలతో ప్రజాసేవకుడిగా పేరు తెచ్చుకున్నారు. హైదరాబాద్‌లో నివాసం ఉంటున్న ఆయన రెండ్రోజుల క్రితం అనారోగ్యానికి గురయ్యారు. దవాఖానలో చేర్పించగా, చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందారు. ఆయనకు భార్య, కొడుకు, కూతురు ఉన్నారు. అనిల్‌కుమార్ మృతిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ సంతాపం తెలిపారు. ఆయన సేవలను కొనియాడారు.

ఇక ముందుకు
వెళ్లలేం!

- టన్నెల్‌లో అన్వేషణ కొనసాగించలేం
- ముఖ్యమంత్రికి చెప్పిన రెస్క్యూ అధికారులు

హైదరాబాద్, మార్చి 24 (నమస్తే తెలంగాణ) : ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో అన్వేషణ కొనసాగించలేమని రెస్క్యూ అధికారులు తేల్చిచెప్పినట్టు తెలిసింది. ప్రమాదం జరిగిన ప్రాంతంలో టన్నెల్ పైకప్పు బలహీనంగా ఉన్నదని, అది కూలిపోయే అవకాశం ఉన్నదని, మొండిగా ముందుకెళ్తే రెస్క్యూ కార్మికులు మరో ప్రమాదంలో చిక్కుకునే ప్రమాదం పొంచి ఉన్నదని అధికారులు సీఎం రేవంత్ దృష్టికి తీసుకెళ్లినట్టు సమాచారం. గల్లంతైన ఏడుగురి ఆచూకీ లభించేవరకు అన్వేషణ కొనసాగిస్తామని ముఖ్యమంత్రి ఆదేశించినట్టు తెలిసింది. ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాదం, సహాయ చర్యల పురోగతిపై సోమవారం అసెంబ్లీ కమిటీ హాల్‌లో సీఎం రేవంత్‌రెడ్డి అధికారులు, మంత్రులతో సమీక్షించారు. సహాయ చర్యల పర్యవేక్షణకు సీనియర్ ఐఏఎస్ అధికారి శివ శంకర్‌ను నియమించాలని సీఎస్‌కు సూచించినట్టు తెలిసింది.

'కొండా సురేఖపై
కేసు సమంజసమే'

నాంపల్లి క్రిమినల్ కోర్టులు, మార్చి 24 (నమస్తే తెలంగాణ) : మంత్రి కొండా సురేఖపై సినీ నటుడు అక్కినేని నాగార్జున వేసిన పరువు నష్టం క్రిమినల్ కేసు సమంజసమేనని, ప్రజాప్రతినిధుల కోర్టుకు ఆ కేసును విచారించే అర్హత ఉన్నదని న్యాయవాది అశోక్‌రెడ్డి కోర్టుకు తెలిపారు. కొండా సురేఖపై కేసు నమోదుకు ప్రజాప్రతినిధుల కోర్టు ఇచ్చిన ఉత్తర్వులను సవాలుచేస్తూ ఆమె తరపు న్యాయవాది గుర్మీత్‌సింగ్ జిల్లా కోర్టును ఆశ్రయించారు. సోమవారం జరిగిన విచారణ సందర్భంగా నాగార్జున తరపు న్యాయవాది అశోక్‌రెడ్డి తమ వాదనలు వినిపించారు. ఇరువైపులా వాదనలు విన్న జిల్లా కోర్టు జడ్జి రమాకాంత్ తీర్పును రిజర్వు చేస్తూ కేసును ఏప్రిల్ 8కి వాయిదా వేశారు.

మార్కెట్లకు ఎఫ్ఐఐల కిక్కు

మెరిసిన బ్యాంకింగ్, చమురు-గ్యాస్ షేర్లు

సెన్సెక్స్ 1,079, నిఫ్టీ 308 పాయింట్లు పెరుగుదల

ముంబై, మార్చి 24: దేశీయ స్టాక్ మార్కెట్లలో వరుస లాభాలు కొనసాగుతున్నాయి. సోమవారం బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ (బీఎస్ఈ) ప్రధాన సూచీ సెన్సెక్స్ 1,078.87 పాయింట్లు లేదా 1.40 శాతం ఎగిసి 77,984.38 వద్ద స్థిరపడింది. ఇది 6 వారాల గరిష్ఠం కావడం విశేషం. ఒకానొక దశలో 1,200 పాయింట్లకు పైగా పెరిగి 78,107.23 పాయింట్లదాకా ఎగబాకింది. అలాగే నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ) సూచీ నిఫ్టీ కూడా 307.95 పాయింట్లు పుంజుకొని 23,658.35 వద్ద నిలిచింది. ఇంట్రా-డేలో 23,708.75 స్థాయిని తాకింది. దీంతో వరుసగా ఆరోరోజూ మార్కెట్లు లాభాల్లోనే ముగిసినట్టైంది.

ఇదీ సంగతి..

అమెరికా, ఐరోపా మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలు రావడం కలిసొచ్చింది. ముఖ్యంగా ఏప్రిల్ 2 నుంచి భారత్, చైనాసహా అనేక దేశాలపై ప్రతీకార సుంకాలుంటాయని ప్రకటించిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్.. పునరాలోచనలోపడటం ఇన్వెస్టర్లను మెప్పించిందన్న విశ్లేషణలు వినిపిస్తున్నాయి. పైగా ఫెడరల్ రిజర్వ్ బ్యాంక్ వడ్డీరేట్లను రాబోయే ద్రవ్యసమీక్షల్లో తగ్గిస్తుందన్న అంచనాలూ గట్టిగానే ఉన్నాయి. ఇవి ఆర్బీఐ వడ్డీరేట్ల కోతలకు దోహదం చేస్తాయని అభిప్రాయపడుతున్నారు. అలాగే డాలర్‌తో పోల్చితే రూపాయి మారకం విలువ క్రమేణా పెరుగుతుండటం కూడా మార్కెట్ సెంటిమెంట్‌ను బలపర్చింది. ఇక విదేశీ సంస్థాగత మదుపరులు (ఎఫ్ఐఐ) భారతీయ మార్కెట్లలో మళ్లీ పెట్టుబడులకు ఆసక్తి కనబరుస్తుండటం కూడా సూచీలను పరుగులు పెట్టిస్తున్నది. గత 6 రోజుల్లో ఎఫ్ఐఐల నికర పెట్టుబడులు రూ.8,874.88 కోట్లుగా ఉన్నాయి. నిజానికి గత 5 నెలల్లో రూ.2.5 లక్షల కోట్లు వెనక్కి తీసుకున్నారు. మరోవైపు బ్యాంకింగ్, యుటిలిటీస్, పవర్, ఇండస్ట్రియల్స్, ఫైనాన్షియల్ సర్వీసెస్, క్యాపిటల్ గూడ్స్, రియల్టీ రంగాల షేర్లు 2.53 శాతం వరకు లాభపడ్డాయి. బీఎస్ఈ మిడ్‌క్యాప్ 1.32 శాతం, స్మాల్‌క్యాప్ 1.17 శాతం చొప్పున పెరిగాయి. సెన్సెక్స్‌లో ఎన్టీపీసీ షేర్ విలువ అత్యధికంగా 4.61 శాతం పెరిగింది. ఆసియా మార్కెట్లలో చైనా, హాంకాంగ్



లాభాల్లో ముగియగా, దక్షిణ కొరియా, జపాన్ సూచీలు నష్టపోయాయి.

27.10 లక్షల కోట్లు జూమ్

స్టాక్ మార్కెట్లు వరుస లాభాల్లో కదలాడుతుండటంతో మదుపరుల సంపద కూడా అంతకంతకూ పెరుగుతూపోతున్నది. గత 6 రోజుల్లో బీఎస్ఈ నమోదిత సంస్థల మార్కెట్ విలువ రూ.27.10 లక్షల కోట్లు ఎగబాకింది. ఈ 6 రోజుల్లో సెన్సెక్స్ 4,155.47 పాయింట్లు లేదా 5.62 శాతం, నిఫ్టీ 1,261.15 పాయింట్లు లేదా 5.63 శాతం ఎగిశాయి. ముఖ్యంగా నాలుగేండ్ల తర్వాత గత వారం మార్కెట్లు అత్యుత్తమ లాభాలను అందుకున్నాయి. ఐదు రోజుల్లో సెన్సెక్స్ 3,077 పాయింట్లు, నిఫ్టీ 953 పాయింట్లు పెరిగాయి. ఈ క్రమంలోనే ఆయా కంపెనీల మార్కెట్ విలువ కూడా రూ.27,10,918.98 కోట్లు పుంజుకొని రూ.4,18,29,351.91 కోట్లకు చేరింది. కాగా, సెన్సెక్స్ ఫిబ్రవరిలో 4,302.47 పాయింట్లు, జనవరిలో 638.44 పాయింట్లు నష్టపోయింది. అయితే తాజా వరుస లాభాలతో ఆ నష్టం దాదాపుగా కనుమరుగైపోయింది. ఈ నెలలో 4,786.28 పాయింట్లు పుంజుకున్నది మరి.

వరుస లాభాలకు కారణాలు

- లాభాల్లో అంతర్జాతీయ మార్కెట్లు
- బలపడుతున్న రూపాయి విలువ
- పెద్ద ఎత్తున ఎఫ్ఐఐల పెట్టుబడులు
- ఆకట్టుకున్న బ్యాంకింగ్, చమురు షేర్లు
- టారిఫ్‌లపై ట్రంప్ పునరాలోచన

అదానీ సంస్థలకు
రూ.3.4 లక్షల కోట్ల నష్టం

గౌతమ్ అదానీకి చెందిన అదానీ గ్రూప్ కంపెనీల షేర్లు భీకర నష్టాల్లో కొనసాగుతున్నాయి. ఈ ఆర్థిక సంవత్సరం (2024-25) మొదలు ఇప్పటిదాకా అదానీ సంస్థల మార్కెట్ విలువ ఏకంగా రూ.3.42 లక్షల కోట్లకుపైగా హరించుకుపోయింది మరి. ఏడాది క్రితం దేశీయ స్టాక్ మార్కెట్లలో అదానీ గ్రూప్ కంపెనీలకున్న మొత్తం మార్కెట్ విలువలో ఇది సుమారు 21.5 శాతానికి సమానం కావడం గమనార్హం. గత ఏడాది మార్చి 28న 11 అదానీ కంపెనీల మార్కెట్ విలువ రూ.15,93,211 కోట్లుగా ఉన్నది. ఈ నెల 21న అది రూ.12,51,059 కోట్లే. దీంతో గడిచిన ఏడాది కాలంలో రూ.3,42,152 కోట్లు పతనమైనట్టైంది. కాగా, అదానీ గ్రీన్ ఎనర్జీ స్టాక్స్ వాల్యూ గరిష్ఠంగా పడిపోయింది. దాదాపు సగం విలువ ఆవిరైపోయింది. నిరుడు మార్చి 28న రూ.2.90 లక్షల కోట్లుగా ఉంటే.. ఈ ఏడాది మార్చి 21న రూ.1.51 లక్షల కోట్లకు దిగజారింది. అదానీ ఎంటర్‌ప్రైజెస్ మార్కెట్ విలువ కూడా గణనీయంగానే క్షీణించింది. స్టాక్ మార్కెట్ల ఒడుదొడుకులు, అక్రమాల ఆరోపణలు, దర్యాప్తులు వంటివి మదుపరులను ఎక్కువగా ప్రభావితం చేశాయి.

పెట్టుబడులకు కృషి చేయండి

ఇండియానా ప్రతినిధులతో మంత్రి శ్రీధర్‌బాబు

హైదరాబాద్, మార్చి 24 (నమస్తే తెలంగాణ): తెలంగాణలో పరిశ్రమల ఏర్పాటుకున్న అనుకూలతలను వివరించి, పెట్టుబడులు పెట్టేలా పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలని అమెరికాలోని ఇండియానా రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధులను ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు కోరారు. సోమవారం అసెంబ్లీ కమిటీ హాల్లో ఇండియానా సెక్రటరీ ఆఫ్ స్టేట్ డియెగో మోరాలెస్ నేతృత్వంలో ప్రతినిధుల బృందం మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసింది. ఈ సందర్భంగా తెలంగాణలో పారిశ్రామికాభివృద్ధికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు, ప్రోత్సాహకాలను శ్రీధర్‌బాబు వారికి తెలియజేశారు. కొత్త టెక్నాలజీలకు హబ్‌గా మారుతున్న తెలంగాణవైపు యావత్తు ప్రపంచం చూస్తున్నదన్నారు. ఐటీ రంగంలోనేగాక బయోటెక్, ఫార్మా తదితర రంగాల్లోనూ అంతర్జాతీయ స్థాయిలో తెలంగాణ గుర్తింపు తెచ్చుకున్నదని చెప్పారు. మెడికల్ డివైజెస్, ఔషధ పరిశ్రమ, జీవ విజ్ఞానం, వ్యవసాయం, తయారీ తదితర రంగాల్లో ఇండియానా రాష్ట్రంతో కలిసి పనిచేసేందుకు తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆయన స్పష్టం చేశారు.

కెనరా ఈడీగా మజుందార్

బెంగళూరు, మార్చి 24: ప్రభుత్వరంగ సంస్థ కెనరా బ్యాంక్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా ఎస్‌కే మజుందార్ నియమితులయ్యారు. 56 ఏండ్ల వయస్సు కలిగిన మజుందార్‌కు బ్యాంకింగ్ రంగంలో 25 ఏండ్లకు పైగా అనుభవం ఉన్నది. ఆయన ఈ పదవిలో మూడేండ్ల పాటు కొనసాగనున్నారు. ఈ నియామకం వెంటనే అమలవుతుందని బ్యాంక్ పేర్కొంది. జనవరి 2000 నుంచి పలు హోదాల్లో పనిచేసిన ఆయన.. ప్రాజెక్ట్ ఫైనాన్స్, కార్పొరేట్ క్రెడిట్, అంతర్జాతీయ వ్యాపారాన్ని కూడా చూశారు.

700 తగ్గిన బంగారం ధర

న్యూఢిల్లీ, మార్చి 24: రికార్డు స్థాయిలో దూసుకుపోయిన బంగారం ధరలు తిరోగమనబాట పట్టాయి. ఆభరణాల వర్తకులు, స్టాకిస్టులు అమ్మకాలకు మొగ్గు చూపడంతో దేశ రాజధాని న్యూఢిల్లీ బులియన్ మార్కెట్లో తులం బంగారం ధర రూ.700 దిగొచ్చింది. దీంతో 99.9 శాతం స్వచ్ఛత కలిగిన పదిగ్రాముల బంగారం ధర రూ.90,550కి తగ్గినట్లు ఆల్ ఇండియా సరఫా అసోసియేషన్ వెల్లడించింది. ఉక్రెయిన్-రష్యా దేశాల మధ్య జరుగుతున్న యుద్ధం ఎట్టకేలకు ముగింపు పలికే అవకాశాలుండటంతో ఇన్వెస్టర్లు తమ పెట్టుబడులను గోల్డ్ నుంచి ఈక్విటీల్లోకి మళ్లించడం వల్లనే ధరలు తగ్గుముఖం పట్టాయని బులియన్ వర్తకులు వెల్లడించారు. దీంతో ధరలు వరుసగా మూడు రోజు తగ్గాయి. మరోవైపు, వెండి ధరలు పెరిగాయి. పారిశ్రామిక వర్గాలు, నాణేల తయారీదారుల నుంచి కొనుగోళ్లు ఊపందుకోవడంతో కిలో వెండి రూ.200 అందుకొని రూ.1,00,500 పలికింది. అంతర్జాతీయ మార్కెట్లో ఔన్స్ గోల్డ్ ధర 3,028.90 డాలర్లు పలుకగా, వెండి 30 డాలర్లకు పైగా కొనసాగుతున్నది.

బ్రాహ్మణ సేవా సంఘం
నూతన అధ్యక్షుడిగా రామేశ్వర్‌రావు

భువనగిరి కలెక్టరేట్, మార్చి 24 : తెలంగాణ రాష్ట్ర బ్రాహ్మణ సేవా సంఘం సమాఖ్య నూతన అధ్యక్షుడిగా మోతుకూరు రామేశ్వర్‌రావు ఎన్నికయ్యారు. సోమవారం యాదాద్రి జిల్లా భువనగిరి మండలంలోని స్వర్ణగిరి దేవాలయంలో సంఘం రాష్ట్ర చైర్మన్ వెన్నంపల్లి జగన్మోహన్ శర్మ, దర్శనం శర్మ, జోషి గోపాల శర్మ ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించగా.. నూతన అధ్యక్షుడిగా మోతుకూరు రామేశ్వర్‌రావు, ప్రధాన కార్యదర్శిగా వైద్య ప్రభాకర శర్మ, కోశాధికారిగా సముద్రాల విజయ సారథి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారిగా దేశపతి రాజశేఖర శర్మ వ్యవహరించారు.

మొరాయిస్తున్న దేవాదుల పంపులు

- డ్రై రన్‌తో ఆగిన పరిస్థితి
- పరిష్కారం కాని స్టార్టింగ్ సమస్య
- రేపు.. మాపు అంటూ ప్రభుత్వ ప్రకటనలు
- ఆయకట్టు రైతుల్లో ఆందోళన

వరంగల్, మార్చి 24(నమస్తే తెలంగాణ ప్రతినిధి): దేవాదుల ఎత్తిపోతల మూడో దశలోని దేవన్నపేట పంప్ హౌస్‌లోని మోటర్లను ఆన్ చేసే ప్రక్రియ ఎంతకీ కొలిక్కి రావడంలేదు. ప్రభుత్వం చేస్తున్న ప్రకటనలకు, సాగునీటి సరఫరా తీరులోని వైఫల్యాలకు ఎక్కడా పొంతన కుదరడంలేదు. ఎండల తీవ్రతతో యాసంగి పంటలకు ఇబ్బంది కరంగా ఉంటున్నది. ఈ తరుణంలో దేవాదుల ప్రాజెక్టు నుంచి సరిపడా సాగునీటిని సరఫరా చేయాల్సిన రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడంలేదు. ఆదివారం సాయంత్రం లేదా సోమవారం ఉదయం దేవనన్నపేటలోని మోటర్లను ఆన్ చేస్తామని సాగునీటి శాఖ ఉన్నతాధికారులు మూడు రోజుల క్రితం ప్రకటించారు. ఇప్పటికీ మోటర్లు ఆన్ కాలేదు. ప్రయోగాత్మకంగా నీరు లేకుండా (డ్రై రన్) మోటర్లను ఆన్ చేశామని, నీటిని పంపింగ్ చేసే విషయంలో సాంకేతిక సమస్యలు వస్తున్నాయని ఓ ఉన్నతాధికారి చెప్పారు. ఆస్ట్రియా కంపెనీ ప్రతినిధులు పర్యవేక్షిస్తున్నారని, మంగళవారం ఆన్ అయ్యే అవకాశం ఉందని తెలిపారు. పంపుహౌస్‌లోని మోటర్లతో పంపింగ్ విషయంలో సాగునీటి శాఖ అధికారుల ప్రకటనలు రైతులను ఆందోళనకు గురిచేస్తున్నాయి.

24గంటల్లో పంపులు ఆన్ చేయాలి: ఎర్రబెల్లి

దేవరుప్పుల: 24గంటల్లో దేవన్నపేట పంప్‌హౌస్ మోటర్లు ఆన్ చేసి దేవాదుల నీటిని వదలకపోతే ఉమ్మడి వరంగల్ జిల్లావ్యాప్తంగా రైతులతో కలిసి ఆందోళనలు చేపడతామని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు హెచ్చరించారు. సోమవారం ఆయన హనుమకొండలోని తన నివాసంలో మాట్లాడుతూ.. సోమవారంలోగా నీళ్లిస్తామని అధికారులు హామీ ఇచ్చిన విషయాన్ని గుర్తుచేశారు. మంత్రులు వచ్చి ఆన్ చేస్తారంటూ జాప్యం చేయడమేంటని మండిపడ్డారు. ఎండిన పంటలకు ఎకరాకు రూ.25 వేల చొప్పున పరిహారం చెల్లించాలని పేర్కొన్నారు.

సహజన్యాయ సూత్రాలను పాటించాలి

- బేసిన్‌లోని ప్రాజెక్టులకే ప్రాధాన్యమివ్వాలి
- ఏపీ పెన్నా బేసిన్‌కు జలాలను మళ్లిస్తున్నది
- ఇప్పటికీ 360 టీఎంసీల నిల్వలున్నాయి
- ట్రిబ్యునల్ ఎదుట తెలంగాణ వాదనలు

హైదరాబాద్, మార్చి 24 (నమస్తే తెలంగాణ): సహజ న్యాయసూత్రాలను పరిగణనలోకి తీసుకుని తెలంగాణ, ఏపీ మధ్య కృష్ణా జలాలను పంపిణీ చేయాలని, బేసిన్‌లోని ప్రాజెక్టులకే ప్రాధాన్యమివ్వాలని బ్రిజేష్‌కుమార్ ట్రిబ్యునల్‌కు తెలంగాణ నివేదించింది. బేసిన్ అవతలి ప్రాంతాలకు జలాల తరలింపు వాంఛనీయం కాదని తెలిపింది. కేంద్రం జారీచేసిన సెక్షన్ 3 మార్గదర్శకాల మేరకు ఇరు రాష్ట్రాల మధ్య కృష్ణా జలాల పునఃపంపిణీకి సంబంధించి విచారణను బ్రిజేష్‌కుమార్ ట్రిబ్యునల్ సోమవారం ఢిల్లీలో పునఃప్రారంభించింది. ట్రిబ్యునల్ చైర్మన్ జస్టిస్ బ్రిజేష్‌కుమార్, సభ్యులు జస్టిస్ రామ్‌మోహన్‌రెడ్డి, జస్టిస్ ఎస్ తలపాత్ర ఎదుట తెలంగాణ సీనియర్ న్యాయవాది సీఎస్ వైద్యనాథన్ వాదనలను కొనసాగించారు. ఏపీ, తెలంగాణ మధ్య ఎలాంటి ట్రిబ్యునల్ కేటాయింపులు లేవని వెల్లడించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గతంలో చేసిన అంతర్గత కేటాయింపులు అనుకూలంగానే ఉన్న నేపథ్యంలో అవే కేటాయింపులను ప్రస్తుతం కూడా కొనసాగించాలని ఏపీ వాదిస్తున్నదని వివరించారు. నీటి పంపిణీలో జాతీయ, అంతర్జాతీయ ప్రమాణాలు, న్యాయసూత్రాలను పరిగణనలోకి తీసుకొని ఇరు రాష్ట్రాల మధ్య జలాల పునఃపంపిణీ చేయాలని కోరారు. తెలంగాణలో తలసరి నీటి లభ్యత సంవత్సరానికి ఒక వ్యక్తికి 422 క్యూబిక్ మీటర్లు మాత్రమేనని, ఏపీలో జాతీయ సగటు కన్నా ఎక్కువని, అదీగాక ఏపీకి 40 నదీ పరీవాహక ప్రాంతాలున్నాయని, వాటిలో గణనీయమైన నీటిలభ్యత ఉంటుందని గణాంకాలతో సహా వివరించారు. ఏపీ మాత్రం కృష్ణా బేసిన్ వెలుపలకు పెన్నా బేసిన్‌కు జలాలను మళ్లిస్తున్నదని వెల్లడించారు. పోలవరం నుంచి పెన్నా బేసిన్ (బనకచర్ల)కు గోదావరి మళ్లింపునకు చర్యలు చేపట్టిందని వివరించారు. ప్రస్తుతం బేసిన్ లోపల ప్రాజెక్టులకు ఏపీ ఒక చుక్క నీటిని కోరడం లేదని, అన్నీ బేసిన్ ఆవల ప్రాజెక్టుల కోసం మాత్రమేనని తెలంగాణ న్యాయవాది తెలిపారు. తెలంగాణ ఇన్ బేసిన్ ప్రాజెక్టులకే నీటిని డిమాండ్ చేస్తున్నదని, ఆరుతడి పంటల కోసమే జలాలను కోరుతున్నదని వివరించారు. పలు అంశాలను ట్రిబ్యునల్‌కు విశదీకరించారు. అంతరాష్ట్ర జలవనరుల యూనిట్ ఇంజినీర్లు సల్లా విజయ్‌కుమార్, వెంకట నారాయణ, రవిశంకర్‌తోపాటు, ఏపీ తరపున సీనియర్ న్యాయవాది జయదీప్ గుప్తా, ఆ రాష్ట్ర ఇంజినీర్లు విచారణకు హాజరయ్యారు. నేడు కూడా విచారణ కొనసాగనున్నది.

కేవలం కృష్ణా పరీవాహక ప్రాంతంలో...

క్యాటగిరీ	తెలంగాణ	ఏపీ
జనాభా	2 కోట్లు	76 లక్షలు
జనాభా శాతం	71.9	28.1 శాతం
సాగుకు యోగ్యమైన భూమి	36.5 లక్షల హెక్టార్లు	15.3 లక్షల హెక్టార్లు
సాగు భూమి శాతం	70.4	29.6
కరువు ప్రాంతం విస్తీర్ణం	33 లక్షల హెక్టార్లు	12.5 లక్షల హెక్టార్లు
కరువు ప్రాంతం శాతం	72.5	27.5
పరివాహకం (చ.కి.మీ)	52,232	24,018
అన్నింటి సగటు శాతం	71 శాతం	29 శాతం
న్యాయమైన వాటా 811 టీఎంసీల్లో	575	236
న్యాయమైన వాటా 194 టీఎంసీల్లో	137	57


BLOCKBUSTER 2వ వారం
WALL POSTER CINEMA
NANI PRESENTS
కోర్ట్
STATE vs A NOBODY
70 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00,2.30,6.00,9.15
SVC ఈశ్వర్ ఎ/సి - అత్తాపూర్ 11.15,2.15,6.15,9.15
SVC శివశక్తి ఎ/సి - కాప్రా 11.15,2.30,6.00,9.30
SVC పంచిత - ఆర్.సి.పురం 11.00,2.30,6.15,9.30
SVC యాదగిరి ఎ/సి - సంతోష్‌నగర్ 11.00 AM, 2.00 PM
రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00
శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి 11.30,2.30,6.30,10.00
PVR ఆర్.కె - బంజారాహిల్స్ 10.30,1.35,4.40,7.45,10.50
PVR పెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.30,1.35,4.40,7.45,10.50
PVR ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 10.10,1.15,4.20,7.25,10.30
PVR నెక్షస్ మాల్ - కూకట్‌పల్లి 10.00,10.40,1.45,4.50,7.05,7.55,10.10,11.00
PVR గరుడియా - పంజాగుట్ట 10.20,1.25,4.30,7.35,10.40
PVR పివిఆర్ - ఎర్రమంజిల్ 10.00,1.05,4.10,7.15,10.20
PVR పివిఆర్ - మూసారంబాగ్ 10.10,1.15,4.20,7.25,10.30
PVR ప్రెస్టేవ్ ప్లేమ్ - గచ్చిబౌలి 10.00,1.05,4.10,7.15,10.20
PVR ఐకాన్ - హైటెక్ సిటీ 10.40,1.45,4.50,7.55,11.00
PVR ATRIUM మాల్ -గచ్చిబౌలి 10.10,1.15,4.20,7.25,10.30
PVR PRISM మాల్ - గచ్చిబౌలి 10.30,1.35,4.40,7.45,10.50
Cinépolis లులు మాల్ - కూకట్‌పల్లి 10.30,1.35,4.40,7.45,10.50
Cinépolis CCPL - మల్కాజ్‌గిరి 10.30,1.35,4.40,7.45,10.50
Cinépolis డి.ఎల్.ఎఫ్ - ఉప్పల్ 10.00,1.05,4.10,7.15,10.20
Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్ 10.30,1.35,4.40,7.45,10.50
Cinépolis సుధ - శాలిబండ 11.00,2.30,6.00,9.15
AMB ఎఎంబి - మాలాలి 10.00,1.00,4.00,7.00,11.00
ASIAN ఎంక్యూబ్ - అత్తాపూర్ 10.40,1.35,4.30,7.25,10.20
ASIAN పివీఆర్ స్క్వేర్ - ఉప్పల్ 10.40,1.35,4.30,7.25,10.20
AMR ఎఎంఆర్ - మౌలాలి 10.00,1.00,4.00,7.00,11.00
ASIAN ఎంక్యూబ్ - అత్తాపూర్ 10.40,1.35,4.30,7.25,10.20
ASIAN పివీఆర్ స్క్వేర్ - ఉప్పల్ 10.40,1.35,4.30,7.25,10.20
GPR జిపిఆర్ - కూకట్‌పల్లి 1.45,4.45,7.45,10.45
APARNA అపర్ణ పినిమాస్ - నల్లగండ్ల 11.10,2.05,5.00,7.55,10.50
ASIAN ఏషియన్‌రాధిక - కాప్రా 10.45,1.45,4.40,7.35,10.30
AMB ఎఎంబి ఎ/సి - గచ్చిబౌలి 10.00,1.00,4.20,7.15,10.30
AAA ఎఎఎ ఎ/సి - అమీర్‌పేట్ 10.35,1.05,4.30,7.20,10.30
MAHESH విజయలక్ష్మి - ఎల్‌బినగర్ 11.10,2.00,4.30,7.30,10.30
TIVOLI టివోలి - సికింద్రాబాద్ 11.00,1.50,4.50,7.50,10.50
ASIAN శంభంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00
MOVIETIME ప్రైమాల్ - సనత్‌నగర్ 10.00,4.00,10.30
MOVIETIME ప్లాటినమ్ - గచ్చిబౌలి 10.30,1.30,4.30,7.30,10.30
CINEMA పినిమాక్స్ - ఆర్.సి.పురం 10.40,1.35,4.30,7.25,10.20
దేవి 70 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND 11.00,2.30,6.00,9.15
SVC ప్రతిమా - కరీంనగర్
ముక్తాఎఐశ్రీనివాస - కరీంనగర్
ప్కారెడైజ్ పినిమాస్ - కరీంనగర్
ఎజబర్‌భారత్ - కరీంనగర్
ఉర్వశి - గోదావలిఖని
దుర్గ కళామందిర్ - జగిత్యాల
సహరాజ్ ఎ/సి - సిరిసిల్ల
శ్రీనివాస ఎ/సి - పెద్దపల్లి
శ్రీరామ ఎ/సి - సుల్తాన్‌బాద్
యస్ఆర్ ఎ/సి - మంథని
SVC దేవి ఎ/సి - నిజామాబాద్
పివిఆర్ పినిమాస్ - ఆర్మూర్
ప్రియా డీలక్స్ - కామారెడ్డి
SVC జెమిని - మంచిర్యాల
నారాయణ ఎ/సి - నిర్మల్
రామకృష్ణ ఎ/సి - బెల్లంపల్లి
SVC వెంకటేశ్వర - గద్వాల
రంగ 70 ఎ/సి - వనపర్తి
SVC రామకృష్ణ - షాద్‌నగర్
పవనాంజ -ముక్తిపాడు
శ్రీనివాస ఎ/సి - జడ్చర్ల
సాయిరామ్ - అచ్చంపేట్
రవి ఎ/సి - నాగర్‌కర్నూల్
పరమేశ్వరి - కొత్తకోట
అశోక ఎ/సి - కల్వకుర్తి
శివసాయి ఎ/సి - వనపర్తి
SVC పటరాజ్ - నల్గొండ
వెంకటేశ్వర - మిర్యాలగూడ
ఎస్వోస్ పినిప్లెక్స్ - మిర్యాలగూడ
సన్య ఎ/సి - సూర్యాపేట్
ఏషియన్ తిరుమల - సూర్యాపేట్
విష్ణురామ్ పినిమాస్ - కోదాడ
శ్రీనివాస ఎ/సి - కోదాడ
పసుంధర ఎ/సి - భువనగిరి
వెంకటేశ్వర ఎ/సి - నకిరేకల్
శ్రీనివాస ఎ/సి - చౌటుప్పల్
అచ్చిరెడ్డి ఎ/సి - హాలియా
మల్లీశ్వరి - తిరుమలగిరి
సుజన ఎ/సి - చిట్యాల
SVC ప్రతిమా - కరీంనగర్
ముక్తాఎఐశ్రీనివాస - కరీంనగర్
ప్కారెడైజ్ పినిమాస్ - కరీంనగర్
ఎజబర్‌భారత్ - కరీంనగర్
ఉర్వశి - గోదావలిఖని
దుర్గ కళామందిర్ - జగిత్యాల
సహరాజ్ ఎ/సి - సిరిసిల్ల
శ్రీనివాస ఎ/సి - పెద్దపల్లి
శ్రీరామ ఎ/సి - సుల్తాన్‌బాద్
యస్ఆర్ ఎ/సి - మంథని
SVC దేవి ఎ/సి -